# బుద్ధి



"ఇడుగో ఈనెల జీతంతోటియ్యే డబ్బులు కలిసావి. నాకిచ్చే పాకెట్ మనీతో భాటు ఓ ఏభై ఎక్కువ కొట్టించు"- అని రవితేజ్ అర్థాంగి అపర్ణకు జీతంని అందించాడు.

ఆమె ఉలిక్కిపడి 'ఎందుకూ?'- ఎస్తుందీ నాకు మాత్రం తెలియద టోయ్! మీ అందరితోబాటు నేను కూడా ఎక్కడ ఎంత పొదుపు చేయాలో. నాతరవు నుండి చేస్తూనే వున్నాను! ఇలాగే ఆఫీసులో మధ్య మధ్య రిటార్మెంట్స్‌ని యూనియన్ ండాలని, భర్తడే పార్టీలని తప్పవు!

ఇంత పెగరంగా ఇటువంటివేం వుండ వనుకో!"- అన్నాడు.

అపర్ణకు చిరాకనిపించి 'రిటార్మెంట్‌కని ఏభై గుంజడం సమంజసం కాదు. చాలా అన్యాయం. పదో పరకో, పాతికో వేసుకోవాలి! ముక్కుతూ మూలుగుతూనే ఏభై కాగితం పాకెట్ మనీతో అదనంగా అందించింది.

రవితేజ్ పాతికతో జగదాంబలో ఇంగ్లీష్ పిక్చర్ చూడవచ్చు అనుకున్నాడు.

మర్నాడు ఆఫీసుకు వెళ్ళాడు.

ఫ్యూన్ నూకరాజు ఏభై అందించి పాతిక తిరిగి తీసుకుని వెళ్ళిపోయాడు. మధ్యాహ్నం నూకరాజు భార్య భోజనం తీసుకుని వెళ్ళింది ఆఫీసుకి. రవితేజ్‌కి నమస్కరించి, చూడండి బాబూ నేనెంత కష్టంగా ఇల్లు నడిపిస్తున్నానో మీకు తెల్సినదే! ఈ దొంగసచ్చినోడు ఇరవై ఐదు రూపాయలు చందాకి బదులు ఏభై అని నా కడుపులో చెయ్యిపెట్టాడు. ఇప్పుడే ఈ విషయం తెలిసింది. జీతం భార్య చేతికి ఇచ్చేస్తే సరిపోతుందనుకుంటాడు. ఇంత వయస్సొచ్చింది. వాడి సరదా, సోకు కోసం ఇలా చేయటం బాగుందా మీరే చెప్పండి బాబూ! వాడిని పిలిచి నాలుగు చీవాట్లు పెట్టి బుద్ధి చెప్పండి బాబూ! అంది.

రవితేజ్ ఉలిక్కిపడి అలాగే నమ్మా......దొంగ రాస్కెల్ రానీ చెప్తా! అన్నాడు కుచించుకుపోతూ....

గోవింద రాజు ఎ.

ఖరగ్‌పూర్




